నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16




బంతిపూల బతుకమ్మ, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేజీ బంగారంతో తయారు చేసిన బతుకమ్మ



## బంగారు బతుకమ్మ ఉయ్యాలో

కూకట్‌పల్లి హనుమాన్ దేవాలయంలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. మహిళలు ఆటపాటలతో సందడి చేశారు.

# అభివృద్ధే తారక మంత్రం

## ఆకాశమే హద్దుగా హైదరాబాద్ ప్రగతి

### తొమ్మిదేండ్లలో నాలుగింతల అభివృద్ధి

విశ్వకిరీటంలో నిలిచిన భాగ్యనగర ఖ్యాతి

బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమిది

2004-14 కాంగ్రెస్ హయాంలో నగరాభివృద్ధికి వ్యయం రూ.22వేల కోట్లే

2014-23లో రూ.88 వేల కోట్లు ఖర్చు చేసిన తెలంగాణ సర్కారు

సెంటర్ స్ప్రెడ్‌లో..

**హైదరాబాద్** నగరం.. ఇప్పుడు అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామం.. ఐటీలో మేటిగా నిలువడమే కాదు.. ఇతర మెట్రో నగరాల కంటే.. మెరుగైన స్థానంలో దూసుకెళ్తున్నది. తొమ్మిదేండ్లలో హైదరాబాద్ సాధించిన ప్రగతి అంతా ఇంతా కాదు. సీఎం కేసీఆర్ అంకితభావం.. మంత్రి కేటీఆర్ పట్టుదలతో ఈ మహానగరం ప్రపంచ పటంపై తన ఖ్యాతిని సగర్వంగా చాటుకుంటున్నది.

ఇదిలా ఉంటే ఎన్నికల వేళ.. మహానగరానికి గతంలో మేం ఇది చేశాం.. అది చేశాం.. అని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటుంటే.. కేంద్రంలోని బీజేపీ సర్కారు నగరాభివృద్ధికి ఎంతో సహకరించిందంటూ.. ఆ పార్టీ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ.. ఒక్కసారి హైదరాబాద్ ప్రగతి ప్రస్థానాన్ని పరిశీలిస్తే.. 2004-14 పదేండ్లలో కాంగ్రెస్ హయాంలో నగరాభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు కేవలం రూ.22వేల కోట్లే. అదే తెలంగాణ ప్రభుత్వం 2014-23లో వెచ్చించిన మొత్తం ఏకంగా రూ.88వేల కోట్లు. అంటే నగర ముఖచిత్రం మారేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధిని ప్రదర్శించిందో అర్థమవుతున్నది. ఇక కేంద్ర ప్రభుత్వం కేవలం 8.2% నిధులిచ్చినా.. అభివృద్ధిలో మా వాటా ఉందంటూ.. బీజేపీ నేతలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. తొమ్మిదేండ్లలో దిమ్మతిరిగే రీతిలో నగరం అభివృద్ధి చెందడంతో గ్రేటర్ కాంగ్రెస్, బీజేపీ నేతలకు చెప్పుకునేందుకు ఏమీ లేక.. సతమతమవుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం అభివృద్ధే 'తారక' మంత్రంగా ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టారు. నిన్నటిదాకా నగరం ఎలా ఉంది..? ఇప్పుడెలా మారిందో అక్షర రూపంలో ప్రజల ముందుంచుతున్నారు. అడుగడుగునా నగరవాసుల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు.



